పత్రికా ప్రకటన

నేచురల్ హిస్టరి పార్క్ పనులు ప్రారంభం

మెట్రోపాలిటన్ కమిషనర్ పి.కోటేశ్వర రావు

విఎంఆర్డిఏ, జనవరి 3 : విఎంఆర్డిఏ

ప్రతిపాదిత నేచురల్ హిస్టరి పార్క్ స్థలం ను శుక్రవారం మెట్రోపాలిటన్ కమిషనర్ పి.కోటేశ్వర రావు ఏ.పి. ఎన్.హెచ్.పి.ఎం ట్రస్ట్ సెక్రెటరీ ఆచార్య కె.వి.సుబ్బారావు, నేషనల్ సైన్స్ మ్యూజియం మాజీ క్యురేటర్ జిలానీ తో కలసి సందర్శించారు. రాష్ట్రం లో చీమకుర్తి మైన్స్ నుండి కొన్ని శిలలు ఇప్పటికే తీసుకురాగా , వాటిని పార్క్ నందు ఓపెన్ గాలరి లో ఎక్కడెక్కడ ఏర్పాటు చేయాలో పరిశీలించారు. పలు రకాల, ఖనిజాలు, జంతు నమునాలో నున్న శిలలు, శిలాజాలు , డైనోసార్స్, ఔషధ మొక్కలు, పిల్లలకు సంబంధించిన సామగ్రిని ఏర్పాటు చేయుటకు లాండ్ స్కాపింగ్ ఎలా చేయాలి, పని ఎలా మొదలు పెట్టాలి అనే అంశాలను పరిశీలించారు. పార్క్ నందు ప్రదర్శించడానికి కావలసిన సామగ్రి కోసం అవి లభించే సంస్థలను సంప్రదిస్తున్నామని, వీలున్నంత తొందరగానే పార్క్ నందు ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవాలని అధికారులతో అన్నారు. అదే విధంగా మ్యూజియం కు సంబందించిన పనులను కూడా వెంటనే మొదలుపెట్టేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.

జారీ: పి. ఆర్.ఓ, విఎంఆర్డిఏ